www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 100 | మంగళవారం 21, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# జ్యూరిచ్‌కు చేరిన రేవంత్ టీం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేరుకుంది. ఆయన వెంట ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది.



వార్త 2లో



## మంచు మనోజ్‌కు షాక్

మంచు మనోజ్‌కు తిరుపతి రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు.

వార్త 2లో

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## సీఎం రేవంత్ మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

వార్త 2లో

## అవినీతిమయంగా రేవంత్ పాలన

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతి మయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ దివస్‌పై సోమవారం వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 13 కుంభకోణాలు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపల రీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు.



## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

వార్త 2లో

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

పసుపు బోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు



వార్త 2లో

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే
- రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్

వివరాలు 2లో..



ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.



## కక్షసాధింపు రాజకీయాలు సరికాదు

కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

వార్త 2లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

నేటి నుంచి గ్రామసభల్లో

దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

## సుప్రీం కోర్టులో రాహుల్ గాంధీకి భారీ ఊరట..

**ఢిల్లీ: అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. లోక్ సభ ఎన్నికలకు ముందు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధిం చి రాహుల్ పై పరువునష్టం కేసు నమోద యింది. ఈ కేసులో రాహుల్ పై క్రిమినల్ విచారణను నిలిపివేస్తున్నట్టు సుప్రీంకోర్టు తె లిపింది. రాహుల్ పై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా వేసిన పరువునష్టం కేసును కొట్టివేసిం ది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారించింది. రాహుల్ తరపున సీని యర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరని ప్రాక్సీ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయలేమని చెప్పారు. ఇదే విషయాన్ని న్యాయస్థానాలు అనేక తీర్పుల ద్వారా వెల్లడించాయని తెలిపారు.



## అమెరికాలో కాల్పులు..తెలంగాణ విద్యార్థి మృతి

**వాషింగ్టన్ అక్షిత ప్రతినిధి :**



అమెరికాలో గత రాత్రి దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ విద్యార్థిమృతి చెందాడు. నెల రోజుల క్రితం తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి దుండగుల కాల్పుల్లో మృతి చెందాడు. ఈ వార్త మరవకముందే మరో హైదరాబాదీ యువకుడు కాల్పుల్లో మృతి చెందడం అతని కుటుంబంలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ చైతన్యపురి పరిధిలోని ఆర్కేపు రం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నంబర్ 2లో ని వసిస్తున్న కొయ్యడ చంద్ర మౌళి కుమారుడు రవి తేజ 2022లో మార్చిలో అమెరికా వెళ్లాడు. అక్కడ అతను మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషనలో ఉన్నాడు. ఈ క్రమంలో అమెరికా వా షింగ్టన్ లో దుండగులు జరిపిన కాల్పుల్లో రవితేజ మృతి చెందాడు.

## మంచు మనోజ్‌కు షాక్

### మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు" అని అన్నారు. "మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ పాత్రంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్మి రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం" అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవెట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుంటున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ పరిస్థితిపై విద్యార్థులు చెప్పినా.. వారికే చెడు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని... హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు. అయితే మనోజ్ చెబుతున్నవన్నీ అబద్దాలే అని లేఖలో హాస్టల్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాల్సి పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, హాస్టల్‌లో సౌకర్యాలు, భోజన సదుపాయా లు, ఫీజుల వివరాలపై ప్రభుత్వం విచారణ జరపాల్సిన అవసరం ఈ లేఖ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.

## సీఎం రేవంత్ మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

### రాష్ట్రంలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని స్థితి : హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని తాజాగా నా దృష్టికి వచ్చింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళా కమిషన్‌కు రూ. 2 కోట్ల 42 లక్షలు కేటాయించినప్పటికీ విడుదల చేసింది రూ. 20 లక్షలకు మించి లేదు. న్యాయమూర్తులతో సమానంగా వ్యవహరించబడే మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేక పోతే ఈ ప్రభుత్వం సామాన్య మహిళల హక్కులను ఏ విధంగా కాపాడుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెంటనే మహిళా కమిషన్ సభ్యుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఇక నుంచి మొదటి తారీఖునే మహిళా కమిషన్ సభ్యులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని హరీశ్‌రావు తెలిపారు.

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

### కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు

### మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్

### అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

### పసుపు బోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు.

# జ్యూరిచ్‌కు చేరిన రేవంత్ టీం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేరుకుంది. ఆయన వెంట ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది.









దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

### విద్యార్థులకు మంత్రి పొన్నం

### సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## కక్షసాధింపు రాజకీయాలు సరికాదు

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కక్ష సాధింపు రాజకీయాలకు తాను వ్యతిరేకం అని మాజీఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రివైంజ్ పాలిటిక్స్‌పై జగ్గారెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. అయినా రివైంజ్ పాలిటిక్స్ ఏ పార్టీకి మంచిది కాదని సూచించారు. అలాంటి రాజకీయాలు చేసే వాళ్లు అధికారం పోయాక బాధ పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య.. రివైంజ్ పాలిటిక్స్ చేయలేదన్నారు. ఎవరైనా తనకు నష్టం చేసినా.. తానెవ్వరికీ నష్టం చేయను అని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. కాకపోతే రాజకీయ యుద్ధం మాత్రం చేస్తామని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా? డబ్బులు తీసుకోకుండా రాజకీయం చేస్తున్నట్లుగా ఎవరైనా ఒప్పుకుంటారా..?, తనతో సహా పైసలు ముట్టుకోకుండా రాజకీయం చేయని నాయకుడెవరూ ఉండరని జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

## ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. '2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 6,121 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారి ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వ నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రైతులకు డీలర్ల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. గతంలో తూకంలోనూ లోపాలుండేవి. మూడు, నాలుగు కేజీలు అధికంగా తీసుకునేవారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికంగా తూకం వేయడానికి తావులేకుండా కఠిన నిబంధనలు అమలు చేశాం. ఇప్పుడు భారాస నేతలు ప్రతి జిల్లాకు వెళ్లి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఇది సరి కాదు. దేశవ్యాప్తంగా రైతులకు ఎప్పుడైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఖీఌజీనిబిత ఖీఌటటా) నాయకత్వంలో రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తాం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ. 61 వేల కోట్లు రైతుల ప్రయోజనాల కోసం ఖర్చు చేయడమే అందుకు నిదర్శనం' అని ఆది శ్రీనివాస్ తెలిపారు.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' ప్రకటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిలో ..దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ ఉన్నాయి.

## సాగునీటి మంత్రి ఉత్తమ్ ఇలాఖాలో నీటి ఎద్దడి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితిని కల్పించిందని విమర్శించారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏంటని నిలదీశారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఃూఖాఖ స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారని తెలిపారు. ప్రచారం చేసుకున్నారు గానీ, రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగునీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించాలని సూచించారు. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలన్నారు. మరోవైపు కాళేశ్వరం జలాలతో నిండుకుండలా రంగనాయక సాగర్ ప్రాజెక్టు డ్రోన్ వీడియోను హరీశ్‌రావు ట్విట్టర్‌లో పెట్టారు. వందలాది కిలోమీటర్లు ప్రయాణించి, రంగనాయక సాగర్‌కు గోదావరి గంగ చేరిందని అన్నారు. ఇది కాళేశ్వరం సృష్టించిన అపురూప దృశ్యం.. అద్భుత జల సౌందర్యమని పేర్కొన్నారు. కాళేశ్వరాన్ని బదనాం చేస్తున్న కబోదుల్లారా.. కన్నులు తెరిచి ఈ సుందర దృశ్యం చూడాలని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణధార అనే సత్యాన్ని చెరిపేయలేమని గుర్తించాలని సూచించారు.

# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్టు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్ పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38) లుగా గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యనారయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్నా దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దే వుండేది. సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్నారు. ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్దపడ్డారు. ఇందులో భాగం నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చ్ నెల మరియు డిసెంబర్ నెలలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్దురాలి మెడలోని బంగారు పూస్తేల త్రదులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అందజేసింది. ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారో మారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో మరియు సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేసారు. చోరీ చేసిన సోత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంటిలోనే భద్రపర్చేవారు.ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు ఈ రోజు హనుమకొండ ట్కెలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళ్ళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనమానంగా అపి తనికి చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు.నిందితుల పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, అడ్మిన్ యస్. ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్.ఐ కిషోర్, ఎ.ఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న భాస్కర్ లను ఏసీపీ అభినందించారు.




## తెల్లవారుజామున నగరంలో వరంగల్ సిపి ఆకస్మిక తనిఖీలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు తెల్లవారుజామున నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ తో పాటు ఏ. టి. యం సెంటర్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్,ఏ.టి.యం సెంటర్లలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే రాత్రి సమయాల్లో పోలీస్ సిబ్బంది పనితీరు గమనించేందుకు పోలీస్ కమిషనర్ హన్మకొండ పోలీస్ స్టేషన్ కుడా తనిఖీ చేశారు. రాత్రి సమయాల్లో సిబ్బంది పనిచేస్తున్న తీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు.

## సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గండూరి క్రపాకర్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాలుగవ సారి గండూరి క్రపాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గండూరి క్రపాకర్ కు అభినందనలు తెలిపారు. ఆదివారం నాడు ఏచూరి ముత్యాలమ్మ గుడి పక్కన గల గండూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో గండూరి క్రపాకర్ నాలుగవ సారి పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సింగిరికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు గా గుండా మదుసూదన్, సాగిరాజు మదుసూదన్ రాజు, సయ్యద్ షఫి, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి గా తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పిఆర్ వొ గా పాపని యాదగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా గండూరి క్రపాకర్ మాట్లాడుతూ తనను నాలుగవ సారి సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఎల్లవేళలా అందరికి అందుబాటులో వుంటూ, అందరితో కలిసి పనిచేస్తానని అన్నారు. ఎన్నికల అధికారులుగా గండూరి శంకర్, సింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్,వ్యవహరించారు.

## తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా జెర్రిపోతుల సత్యనారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం లో జరిగిన తెలంగాణ గౌడ సంఘం సమావేశంలో నేలకొండపల్లి కి చెందిన గౌడ సంఘం సభ్యులు జెర్రిపోతుల సత్యనారాయణ ను జిల్లా గౌడ సంఘం కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కోశాధికారి వంగా రవిశంకర్ గౌడ్



జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ లు నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడిది శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్ డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గా నియమించబడ్డ జెర్రిపోతుల సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. గౌడ సంఘం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సంఘం ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.

## తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక







### -రాష్ట్ర అధ్యక్షులు గా బానోత్ ఈరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బంజారా భవన్ నందు తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర ముఖ్య నాయకుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోతు శివ నాయక్ మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లకావత్ రాందాస్ రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామలాల్ పరిశీలకులుగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.రాష్ట్ర అధ్యక్షులు గా బానోత్ ఈరు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్.రాష్ట్ర గౌరవ సలహాదారుగా బిఎల్ వి రత్నాకర్ రాష్ట్ర సహాధ్యక్షులు లావుడియా రాందాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ రాథోడ్ గంగావత్ లింగ నాయక్ కిషన్ రాథోడ్ బానోత్ రంగన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ సింగ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జి వసంత రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ రామకృష్ణ బిక్షపతి జి మాత్రు రాములు బిక్కులాల్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేలోత్ నరేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ధరావత్ హనుమ కొత్త కమిటీలో ఎన్నిక చేయబడినారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల హక్కులు కాపాడాలని జీవో ఎంఎస్ 3 పునరుద్ధరణ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిఏస్సీ 2008 అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ కల్పించాలని ఉద్యోగ ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడిని నివారించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగా నాయక్ ప్రధాన కార్యదర్శి పాపాలాల్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బద్రునాయక్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి సపవత్ బాలకృష్ణ నాయకులు సీతారాం రమేష్ శంకర్ రాము రాంజీ బాబూలాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 2025 వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి క్రిష్ణమాచారి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మహాత్మా జ్యోతిరావుపులే సావిత్రిబాయి పులే ప్రాంగణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి క్రిష్ణమాచారి ముఖ్య అతిధిగా పాల్గొని బీసీ నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోదేపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోవు స్థానికసవస్థల ఎన్నికల్లో 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి ఎన్నికల్లు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అలాగే రాష్ట్రంలో భర్తీ చేయబోవు నామినేటడ్ పోస్టుల్లో బీసీలకు ఎక్కువ అవకాశం



ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సుగుణ మహాత్మాజ్యోతిబా పూలే సొసైటీ వ్యస్థాపక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ గౌరవ అధ్యక్షురాలు రాచమళ్ళ ఉమాయాదవ్ మహిళా అధ్యక్షురాలు రెడ్డెబోయిన వరలక్ష్మి గౌడ సంఘం జిల్లా నాయకులు సుదగాని ఉపేందర్ దొంతగాని వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గున్నారు.

## ఘనంగా తెలంగాణ గౌడ సంఘ నూతన కార్యవర్గం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



తెలంగాణ గౌడ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార నియామక కార్యక్రమం ఖమ్మం లో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా వంగా రవి శంకర్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ గౌడులంతా ఐకమత్యంతో సంఘాలు వేరైనా కుల అభివృద్ధికి పాటుపడాలని పేద పిల్లల చదువులకై బేధ అభిప్రాయాలు పక్కన పెట్టి వారి సంక్షేమం కోసం పాటు పడాలని వారు అన్నారు. తెలంగాణ గౌడ సంఘం సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కుల ఐక్యత కోసం ఎక్కడ సమస్య ఉన్న ఆ ప్రాంతానికి వెళ్లి ఆ ప్రాంత సమస్యను పరిష్కరించి వచ్చేవాళ్ళమని ఖమ్మం నగరంలో కూడా ఎన్నోసార్లు ఆనాటి పెద్దలందరం రామాలయంలో కూర్చొని పరిష్కార మార్గాన్ని వెతికే వాళ్ళమని రాబోవు రోజులలో యువకులంతా నడుంబిగించి కుల సంక్షేమం కోసం పాటుపడాలని వారన్నారు.డాక్టర్ బోలికొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ పేద గౌడులు కల్లుగీత కార్మికులకు పెన్షన్లు సక్రమ మార్గంలో అందే విధంగా జిల్లా గౌడ సంఘం చూడాలని వివిధ ప్రాంతాలలో సమస్యలను తెలుసుకుని వారికి వెంటనే పరిష్కార%శీ% అయ్యే రీతిలో నాయకత్వం పనిచేయాలని నగరంలో ఉన్న గౌడ స్థలాలను ఐకమత్యంతో హాస్టల్స్ మరియు కళ్యాణ మండపాలు నిర్మించే విధంగా నూతన కమిటీ వేయాలని అవి భావితరాలకు విద్యపై మక్కువ పెరిగే విధంగా గౌడులు రాజ్యాధికార దిశ వైపు ఆలోచించేలా ఉండాలని దానికి గౌడ పెద్దలంతా ఐకమత్యంతో యువకులకు విద్యార్థులకు మహిళలకు అండగా నిలబడాలని వారన్నారు.తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మొకులు ప్రభుత్వం అందరికీ ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేసియా నిధులన్నీ వెంటనే విడుదల చేయాలని.కల్లుగీత కార్మిక కుటుంబాలకు ఎక్స్ గ్రేసియ వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారన్నారు. కత్తి నెహ్రూ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఖమ్మం నగర%శీ% నందు జిల్లాలోని పేద గౌడ బిడ్డలకు హాస్టల్లో నిర్మించాలని. ఆ ప్రయత్నంలో భాగంగా పాతికేళ్లు గడిచిందని చివరకు మాజీ ఎమ్ ల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ సహకారంతో తెలంగాణ గౌడ సంఘం 29 గుంటల స్థలం సాధించడం జరిగింది. అతి త్వరలో రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ గారి సహాయ సహకారాలతో జిల్లాలోని ముగ్గురు మంత్రులు సహకారం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ మంత్రులు మరియు రాజకీయ వ్యాపార ప్రముఖులతో సహకారంతో కళ్యాణ మండపము మరియు హాస్టల్ నిర్మాణానికై త్వరలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని దానికి జిల్లా వ్యాప్తంగా గౌడులందరూ సహకరించాలని వారు కోరారు.ఈ సమావేశంలో వివిధ మండలాల నుండి మరియు ఖమ్మం నగరలోని పలు ప్రాంతాల నుండి గౌడ సంఘ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. వారికి రాష్ట్ర నాయకులచేతుల మీదుగా నియామక పత్రాలు మరియు గౌడ సంఘ కండువా కప్పి వారిని సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ జిల్లా గోపా అధ్యక్షులు గుడిద శ్రీనివాసరావు గౌడ్ గౌడ సంఘం సీనియర్ నాయకులు కట్టెకోల వెంకన్న గౌడ్ అలాగే పాల్గొనిన ప్రముఖ డాక్టర్లు మారుతి బాబు గౌడ్ ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జడల రణధీర్ గౌడ్ ప్రముఖ నిరో ఫీజీయన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిత్తలూరి నర్సయ్య గౌడ్ నగర గౌరవ అధ్యక్షులు బొల్లికొండ దర్గయ్యగౌడ్ కత్తి చంద్ర శేఖర్ గౌడ్,కత్తి ఉమహేశ్వర్ రావు గౌడ్ రఘునాథపాలెం మండలాధ్యక్షుడుబోడ పట్లనాగేశ్వరావు గౌడ్ పాల్గొన్నరు.

## శ్రీ స్వామి అయ్యప్ప ట్రస్ట్ నుంచి నలుగురు సభ్యుల తొలగింపు



శ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఆలయం ట్రస్ట్ సభ్యులైన యర్రం శెట్టి ఉపేందర్, కొండ్లె రంగయ్య, అంతటివిజయకుమార్,వెంపటి పురుషోత్తం లను తొలగిస్తున్నట్లు, శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం, శ్రీ స్వామి అయ్యప్ప భజన మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శ్రీ స్వామి అయ్యప్ప ఆలయ ట్రస్ట్ చైర్మన్ బెలిదే శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ అసాధరణ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. స్వామి అయ్యప్ప ట్రస్ట్ లో నియమనిబంధనలకు విరుద్దంగా పనిచేస్తున్న నలుగురు సభ్యులను ట్రస్ట్ నుండి తొలగించినట్లు చెప్పారు. ఆదివారం నాడు జరిగిన ట్రస్ట్ సభ్యుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ట్రట్ నియమనిబంధనలకు విరుద్దంగా ప్రవర్తిస్తే, దేవాలయ అభివృద్ధికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించారని మెజారిటీసభ్యులుఅభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు.సభ్యులఆమోదంతోనలుగురుసభ్యుల ప్రాధమిక సభ్యత్వం రద్దు చేసినట్లు చెప్పారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించినట్లు చెప్పారు.పేదవిద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ, హెల్త్ క్యాంప్ ల నిర్వహణ చేయాలని తీర్మానం చేసినట్లు చెప్పారు.విలేకరులసమావేశంలో ట్రస్ట్ కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాదికారి బచ్చు శ్రీనివాస్, జెపిటి స్వామి, సంపత్ స్వామి, భాస్కరా చారి పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# సిరియా పరిణామాలను ఎలా అర్థం చేసుకోవాలి?

## సంపాదకీయం...

**గత కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా జరిగిన పరిణామాలన్నిం టిలోకి అత్యంత అనూహ్యమైన ఘటన డమాస్కస్ పతనం. పదేళ్ళ కిందట కతార్, టర్కీ, సౌదీ అరేబియా, అమెరికాల ధన, ఆయుధ సహాయమందుకున్న తిరుగుబాటు దళాలు సిరియా సరిహద్దుల నుండి లోనికి చొరబడినపుడు బషర్ అల్-అసద్ ప్రభుత్వం కూలడం ఖాయమని ఆనాడు విశ్లేషకులనుకున్నారు. అత్యంత శక్తివంతమైన దేశాల దన్నుతో ఏర్పడ్డ ఆ తిరుగుబాటు శ్రేణుల్లోకి చేరిన వ్యక్తులు కింది ఐదు కోవలకు చెందుతారు. అల్-అసద్ ప్రభుత్వ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల దెబ్బతిని ఆగ్రహంతో ఉన్న పలు వర్గాలుముఖ్యంగా, బలమైన పరిశ్రమలున్న టర్కీ నుండి దిగుమతయిన ఉత్పత్తులతో పోటీ పడలేక కుప్పకూలిన చిన్న పరిశ్రమల కార్మికులు.**



దీర్ఘకాలిక కరువు వల్ల వ్యవసాయం దెబ్బతిని, ప్రభుత్వ సహాయమూ దొరకక, పనుల కోసం పొట్ట చేత పట్టుకుని ఇడ్లిబ్, అలెప్పొ నగరాలకు వలస వచ్చిన ఉత్తర సిరియా ప్రాంతపు రైతాంగం. హాఫేజ్ అల్-అసద్ మరణం తరువాత రాజకీయ సంస్కరణలు కోరుతూ సిరియాలోని పలు నగరాలలో 2000-01లో జరిగిన చర్చా గోష్టుల (ముంతదయాత్) నుండి పుట్టి డమాస్కస్ వసంతం (డమాస్కస్ స్ప్రింగ్)గా పేరొందిన ఉద్యమంలో, పెద్ద ఎత్తున పాల్గొని దాని వైఫల్యంతో అసంతృప్తి చెందిన లౌకికవాద మధ్యతరగతి వర్గాలు. గాఢమైన మత విశ్వాసాలున్న మధ్య తరగతి వర్గానికి ప్రాతినిధ్యం వహించే 'ముస్లిం సోదర కూటమి' (ముస్లిం బ్రదర్‌హుడ్). దాదాపు అరబ్ దేశలాన్నింటిలో ఉన్న ఈ కూటమిని, 1982లో అప్పటి సిరియా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసింది. 2010-11 కాలంలో అరబ్ వసంతం పేరిట ఈజిప్ట్, ట్యునీసియాలలో జరిగిన ఆందోళనలలో ఆయా దేశాల సోదర కూటములు పోషించిన ముఖ్య పాత్ర, సిరియా సోదర కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. ఇరాక్‌లో అల్-ఖైదా శిక్షణతో రాటుదేలి, డమాస్కస్ బురుజులపై జిహాదీ నల్ల జెండాని ఎగరేయడానికి ఉవ్విళ్లూరుతున్న ఇస్లామిక్ సాయుధ శ్రేణులు. 2011లో విఫలమైనప్పటికీ, ఇవే శక్తులలోని కొన్ని వర్గాలు డిసెంబర్ 7న అసద్ ప్రభుత్వాన్ని పడదోసి డమాస్కస్ స్వాధీన పరుచుకున్నాయి. గత పదేళ్లుగా అసద్ ప్రభుత్వం నిలబడడానికి ప్రధాన కారణం ఇరాన్, రష్యాల అండ. వీరితోబాటుగా పొరుగున ఉన్న ఇరాక్, లెబనాన్ లోని హిజ్బుల్లాల మద్దతు కూడా అసద్ ప్రభుత్వానికి సాయపడింది. తిరుగుబాటు దళాలు డమాస్కస్ నగరానికి దగ్గరగా వస్తుండగా, తన భార్యాబిడ్డలతో మాస్కోకి పలాయనం చేసి, ఇపుడు అక్కడ కంటి వైద్యునిగా కొనసాగనున్నాడు. తన సైన్యాలు, గట్టి దెబ్బ తిన్నా, పోరు నుండి వైదొలగవనీ, తనకు మద్దతు ఇచ్చిన జనాలను ధైర్యంగా ఉండాలనీ, ఇటువంటి ఒక్క ఊరడింపు మాటా, ప్రకటనా లేకుండా సిరియా విడిచిపెట్టాడు అసద్. మాస్కో చేరుకున్న కొన్నాళ్ళకి టెలిగ్రామ్ మాధ్యమం ద్వారా ఈసురోమనే ఓ చిన్న సందేశం విడుదల చేశాడు. 2014లో రష్యా, ఇరాన్‌ల సాయంతో సిరియా సైన్యం తిరుగుబాటు దళాలను వెనక్కి నెట్టింది. ఇలా ఓటమి పొంది చెల్లాచెదురైన పలు దళాలు, టర్కీ సరిహద్దులకు దగ్గరలో ఉన్న ఇడ్లిబ్ పట్టణంలో తిరిగి జతగూడాయి. అప్పటివరకు అల్- ఖైదాలో భాగంగా ఉన్న అతి పెద్ద తిరుగబాటు దళం, 2016లో అల్- ఖైదాతో తెగతెంపులు చేసుకుని ఇడ్లిబ్‌లో హెచ్.టి.ఎస్ (హయాత్ తహ్రీర్ అల్-షామ్ లేదా అల్-షామ్ విముక్తి కూటమి) పేరిట అవతరించి, ఇడ్లిబ్ నగర పాలనను తన అధీనంలోకి తెచ్చుకుంది. అదే హెచ్.టి.ఎస్ ఇప్పుడు డమాస్కస్‌పై జెండా ఎగరేసింది. అల్ ఖైదాకి ఒక శాఖగా పుట్టిన హెచ్.టి.ఎస్, అల్-ఖైదా నుండి వ్యవస్థాగతంగా విడిపోయినా, భావజాలంలో మారలేదు. సిరియాని ఒక ఖిలాఫత్ (ఖలీఫా కింది ఇస్లాం పాలన)గా తీర్చిదిద్దడం వారి ఆశయం. తాము మతభ్రష్టులుగా ముద్ర వేసిన అలావీలు, ఆర్మీనిన్లు, కుర్దులు, షియాలు ఇతర మైనార్టీలపై ఇరాక్, ఉత్తర సిరియాలలో పలు చోట్ల తాను సాగించిన ఊచకోతలకి పేరుగాంచినవాడు హెచ్.టి.ఎస్ అధినేత అబూ మహమ్మద్ అల్-జోలానీ. అల్-ఖైదా అవతారం విడిచి గడ్డం కత్తిరించి, ఖాకీ బట్టలు వేసి విలేకరులతో ఆచితూచి మాట్లాడుతూ, కూడగట్టిన అపఖ్యాతి చెరుపుకోడానికి అల్-జోలాని ఇపుడు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. అంతర్జాతీయ మీడియా ద్వారా, ఇతనికంటిన అల్-ఖైదా నెత్తుటి మరకలు తుడిచి, ఒక సిరియా ప్రజాస్వామ్యవాదిగా వల్లె వేసే ప్రయత్నం కనిపిస్తోంది. సిరియా దేశస్తులైన ఇద్దరు మిత్రులతో డిసెంబర్ 12న నేను మాట్లాడినప్పుడు, మైనార్టీ సముదాయాలకు చెందిన ఆ ఇద్దరూ ప్రాణ భయం వెల్లడించారు. ఇప్పుడున్న పండగ వాతావరణం సద్దుమణిగి, మున్ముందు మైనార్టీలపై మారణకాండగా మారబోతోందని వారికి తెలుసు. వారెరుగున్న అలావి, షియా కుంటుంబాలపై ఇప్పటికే ఓ మాదిరి దాడులు మొదలయ్యాయి. 2003లో సద్దాం ప్రభుత్వం కూలిన వెంటనే ఇరాక్‌లో నెలకొన్నట్లు అనిపించిన ప్రశాంతత, తరువాత కొన్ని వారాల్లో మొదలైన అంతర్యుద్ధంగా మారిందని మరో మిత్రుడు గుర్తుచేశాడు. సిరియాలో కూడా, అనుకోని తీరులో కుప్పకూలిన పాత ప్రభుత్వ బలగాలు తేరుకుని తిరగబడతాయా అన్నది ఓ ప్రశ్న. అధికారంలోకి వచ్చిన ఈ కొత్త శక్తుల కింద సిరియా సమాజంలో ఏం జరగనుందో చెప్పడం కష్టం. ముఖ్యంగా యుద్ధ కాలంలో పక్క దేశాలకు చెదిరిపోయిన 70 లక్షల మంది సిరియన్లలో కొందరు వెనక్కి రాబోతున్నారు. వీరు తమ కష్టాలకు కారకులుగా ఎంచినవారిపై కక్ష సాధింపు దాడులకు పాల్పడే అవకాశం ఎక్కువ. ఇది శాంతితో ముగిసే యుద్ధం కాదు. ఈ సంక్షోభంలో నలుగుతున్న సిరియన్ ప్రజల పరిస్థితి అర్థం చేసుకుంటూనే, ఈ పరిణామాల ప్రభావం పొరుగు దేశాలపైన, అంతర్జాతీయంగానూ ఎలా ఉండనుందో అంచనాకు రావడం కూడా అవసరం. ఇజ్రాయిల్ నుండి, సహెల్ ప్రాంత దేశాల వరకు దీనిప్రభావం ఎలా ఉంటుందో చూద్దాం. ఇజ్రాయిల్. అంతర్యుద్ధంలో తలమునకలై వున్న సిరియా బలహీనతను సందుగా తీసుకున్న ఇజ్రాయిల్, గత పదేళ్లుగా సిరియాలోని సైనక స్థావరాలపై ఎడతెరపిలేని బాంబు దాడులు చేసి, సిరియా అధికార సైన్యాలనూ, వారి మిత్ర దళాల (ముఖ్యంగా ఇరాన్, హిజ్బుల్లాల) యుద్ధ సామర్థ్యాలను బలహీనం చేసింది. గత ఏడాదిగా పాలస్తీనాలో జరుపుతున్న మారణకాండను తీవ్రం చేస్తూనే, మరో పక్క సిరియాలోని ఇరాన్, హిజ్బుల్లా దళాల సరఫరాలపై బాంబు దాడులను ముమ్మరం చేసింది. దానితో ఆగకుండా, హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసన్ నస్రల్లాను చంపి, హిజ్బుల్లా పునాదులున్న దక్షిణ లెబనాన్‌పై ఆక్రమణ దాడి చేసింది. మరో వైపు, ఇడ్లిబ్ నుండి డమాస్కస్ మీద దాడికి వస్తున్న హెచ్.టి.ఎస్ సైన్యాలకు ఇజ్రాయిలీ వైమానిక రక్షణ కల్పిస్తూ, సిరియా ప్రభుత్వ సైన్యాలపై, వారి స్థానాలపై దాడులు చేసి సిరియా అరబ్ సైన్యాన్ని (అసద్ ప్రభుత్వ సైన్యం) నిర్వీర్యం చేసింది. డమాస్కస్ హెచ్.టి.ఎస్ బలగాలు స్వాధీనమవడంతో, ఇజ్రాయిల్, 1973 నుండి తమ ఆక్రమణలో ఉన్న గొలాన్ మిట్టలలోని (గోలాన్ హైట్స్) తన సైన్యాన్ని (డివిజన్-210) బలోపేతం చేసి, అక్కడ ఐక్య రాజ్య సమితి ఏర్పరిచిన బఫర్ జోన్‌పై దాడి చేసి ఆక్రమించింది.

# రేషన్ కార్డుల విషయంలో అపోహలొద్దు..

**కులగణన జాబితాలో ఉన్నా లేకున్నా రేషన్ కార్డులు..**

**జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఇస్తున్నాం..**

**ప్రజా పాలన గ్రామసభలు గ్రామ సభల వివరాలు వెల్లడించిన మండలాల తహసీల్దార్ లు**



**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

ఈనెల 21 నుంచి24 వరకు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు కొడంగల్, బొంరాస్ పేట్,దుద్యాల, దౌల్తాబాద్ మండల తహసీల్దార్ లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితా వంటి వివరాలను గ్రామ సభలో అధికారులు వెల్లడిస్తారనీ, ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్ కుమార్, బొంరాస్ తహసీల్దార్ పద్మావతి, దుద్యాల తహసీల్దర్ కిషన్ నాయక్, దౌల్తాబాద్ తహసీల్దర్ డి.గాయత్రీ లు పేర్కొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన నరసింహ నాయక్

**అభినందించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామీ**



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :
కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఎస్సైగా పదోన్నతి పొందిన తలకొండపల్లి ఏఎస్ఐ నరసింహ నాయక్ ను షాద్ నగర్ ఏసిపి రంగస్వామీ, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ అభినందించారు. గౌరవార్థంగా ఎస్సై నరసింహ నాయక్ కు బ్యాచ్ పెట్టారు. షాద్ నగర్, కొత్తూరు, నందిగామ, కొల్లాపూర్, కోడేర్ ఇంకా అనేక ప్రాంతాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన నరసింహ నాయక్ షాద్ నగర్ ప్రజలకు సుపరిచితులు. ఉద్యోగరీత్యా పలు ప్రాంతాల్లో పనిచేసినప్పటికీ ఆయన షాద్ నగర్ లో స్థిరపడి ఇక్కడి వాస్తవ్యులుగా ఉన్నారు. అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఎస్సైగా పదోన్నతి సాధించినందుకు తోటి సిబ్బంది కూడా ఆయనను అభినందిస్తున్నారు..

# 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.**

**సంక్షేమ పథకాల అమలకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాకలెక్టర్.సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, జిల్లాలోని ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు పంచాయతీ సెక్రెటరీలతో వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల పై ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభ నిర్వహణ గురించి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలకు జనవరి 26న ప్రారంభించినేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా సమయపాలన పాటిస్తూసభలునిర్వహించాలని ఎక్కడా ప్రజలకు అసౌకర్యంగా ఉండకూడదని అధికారులు అందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలనిగ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలని గ్రామసభల్లోవచ్చేదరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్ను నందు వ్రాయాలని తెలిపారు. గ్రామ సభలకు. విశ్రుత ప్రచారం చేపట్టాలని ఒక రోజు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులుస్వీకరించాలన్నారు. గ్రామసభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వివరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాణ పత్రాలను సురక్షితంగా ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ తెలిపారుడేటాఎంట్రీకార్యక్రమం జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభించాలని, రేపు జిల్లాలో 142 గ్రామపంచాయతీలలో , ఐదు మున్సిపాలిటీలలోని 36 వార్డులలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇట్టిఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్లో డి ఆర్ డి ఓ ,సీఈఓ వి వి అప్పారావు ,డిపిఓ నారాయణరెడ్డి, డి సి ఎస్ ఓ రాజేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలకు 5వ జోనల్ పోలీస్ పోలీసు క్రీడాకారుల ఎంపిక.

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఎంపిక క్రీడలకు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి లు పర్యవేక్షణ చేశారు. 5వజోనల్.పోలీస్ .సూర్యాపేట, నల్గొండ జిల్లాల పోలీసు సిబ్బందికి క్రీడలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర స్థాయి స్పొట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 కు పోలీసు క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగినది. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన సూర్యాపేట, నల్గొండ జిల్లాల పోలీసు క్రీడాకారులకు ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినారు. ఎంపిక కాబడిన ఉమ్మడి జిల్లా పోలీసు క్రీడాకారుల జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో జట్లు, జావెలిన్ త్రో, హై జంప్, లాంగ్ జంప్, షార్ట్ పుట్, ఫట్ బాల్, బ్యాట్మెంటెన్, పరుగు పందాలు, టగ్ ఆఫ్ వార్ పోటీలకు జట్లు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, నల్గొండ ఆర్ ఐ లు హరిబాబూ, శ్రీనివాస్, ఆర్ ఎస్ ఐ లు సురేష్, రాజశేఖర్, ఎం.అశోక్, కె.అశోక్, సాయిరామ్ సిబ్బంది ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రంజీ ట్రోఫీ ఆడేందుకు ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రెడీ

## రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ సంసిద్ధం

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యారు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేయలేదు. దాంతో ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీ ఆడేందుకు రెడీ అయ్యారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టడంతో ఈ స్టార్ ఆటగాళ్లు ముంబై తరఫున బరిలోకి దిగుతున్నారు. జనవరి 23(గురువారం) నుంచి జమ్ము కశ్మీర్‌తో జరిగే మ్యాచ్‌కు ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అజింక్యా రహానే సారథ్యంలో ఆడనున్నారు. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగే ముంబై జట్టును ముంబై క్రికెట్ అసోసియేషన్ సోమవారం



ప్రకటించింది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ రాకతో యువ ఓపెనర్ పృథ్వీ షా జట్టులో అవకాశాన్ని అందుకోలేకపోయాడు. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు పేలవ ఫామ్‌తో బాధపడుతున్న అతన్ని సెలెక్టర్లు పట్టించుకోలేదు. 10 ఏళ్ల క్రితం 2015లో రోహిత్ శర్మ చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌లు ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఈ పేలవ ప్రదర్శన నేపథ్యంలోనే టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ రూల్ తీసుకొచ్చింది. అయితే కిక్కిరిసిన షెడ్యూల్ కారణంగానే తాము దేశవాళీ క్రికెట్ ఆడలేకపోయామని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించిన అనంతరం రోహిత్ శర్మను రంజీ ట్రోఫీ గురించి ప్రశ్నించగా.. తనదైన శైలిలో బదులిచ్చాడు. తాము మనుషులమేనని, రిఫ్రెష్ అయ్యి.. ప్రశాంతంగా ఆటపై ఫోకస్ పెట్టేందుకు బ్రేక్ కావాలన్నాడు. 2019 నుంచి తాను రెగ్యులర్‌గా టెస్ట్ క్రికెట్ ఆడుతున్నానని చెప్పిన రోహిత్.. అప్పటి నుంచి తీరిక లేని షెడ్యూల్‌తో గడిపామని చెప్పాడు. ప్రస్తుతం టైమ్ ఉంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని తప్పనిసరి చేశారన్నాడు.

ముంబై జట్టు: అజింక్యా రహానే(కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, ఆయుష్ మాత్రే, శ్రేయస్ అయ్యర్, సిద్దేష్ లాడ్, శివమ్ దూబే, హార్దిక్ తమోర్(కీపర్), ఆకాశ్ ఆనంద్(కీపర్), తనుష్ కోటియన్, షామ్స్ ములాని, హిమాన్షు సింగ్, శార్దూల్ ఠాకూర్, మోహిత్ అవస్థి, సిల్వెసర్ డిసౌజా, రోస్టన్ డియస్, కర్ష్ కోటరీ

# రిషభ్ పంత్‌పై సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా వికెట్ కీపర్, లక్నో సూపర్ జెయింట్స్ నయా కెప్టెన్ రిషభ్ పంత్‌పై ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు కురిపించాడు. ఐపీఎల్ చరిత్రలోనే రిషభ్ పంత్ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలుస్తాడని ఆకాంక్షించాడు. అప్‌కమింగ్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ వ్యవహరిస్తాడని సంజీవ్ గోయెంకా అధికారికంగా ప్రకటించాడు. కోల్‌కతా వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజీవ్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో పంత్ కూడా పాల్గొన్నాడు. గత సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన రిషభ్ పంత్.. మెగా వేలానికి ముందు ఆ జట్టును వీడాడు. గతేడాది నవంబర్‌లో జరిగిన మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్ల ఆల్ టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించడంతో లక్నో భారీ ధరకు బిడ్ వేసి దక్కించుకుంది. అందరూ ఊహించినట్లుగానే అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో లక్నో సూపర్ జెయింట్స్ సారథిగా ఎంపికైన నాలుగో ఆటగాడిగా రిషభ్ పంత్ నిలిచాడు. అతని కన్నా ముందు కేఎల్ రాహుల్, కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్ ఆ జట్టును నడిపించారు. గత సీజన్ వరకు రాహుల్ లక్నోను నడిపించాడు. అతని గైర్హాజరీలో కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్‌లు సారథ్య బాధ్యతలు చేపట్టారు.అయితే గత సీజన్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర అసహనానికి గురైన సంజీవ్ గోయెంకా.. మైదానంలోనే అందరు చూస్తుండగానే రాహుల్‌పై గట్టిగా అరిచాడు. ఈ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు చెలరేగాయి. ఆ తర్వాత గోయెంకా దిద్దుబాటు చర్యలు చేపట్టినా.. ఆ జట్టులో కొనసాగేందుకు కేఎల్ రాహుల్ ఆసక్తి చూపలేదు. దాంతో ఆ జట్టు భారీ ధరను వెచ్చించి రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మూడు సీజన్లలో పంత్ సారథిగా వ్యవహరించాడు. ఐపీఎల్ 2021లో ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచింది. కానీ ఫైనల్ చేరలేకపోయింది. ఐపీఎల్ 2022, ఐపీఎల్ 2024 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. రోడ్డు ప్రమాదంతో పంత్ ఐపీఎల్ 2023 సీజన్ ఆడలేదు.

# న్యూజిలాండ్?పై నైజీరియా సంచలన విజయం

## పటిష్ఠమైన న్యూజిలాండ్? ను మట్టికరిపించిన పసికూన

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్?లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్? క్రికెట్?లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్? జట్టును పసికూన నైజీరియా ఓడించింది. 2025 మహిళల అండర్–19 వరల్డ్?కప్?లో భాగంగా తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. దీంతో నైజీరియా అమ్మాయిల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సంతోషంతో కేరింతలు కొడుతూ మైదానం అంతటా తిరిగి సంబరాలు చేసుకున్నారు. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్– నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్?కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా మహిళల జట్టు 13 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేధనకు దిగిన న్యూజిలాండ్ 13ఓవర్లు ఆడి 63–6 స్కోర్?కే పరిమితమైంది. అయితే చివరి 6 బంతుల్లో కివీస్? విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ బంతి అందుకుంది. ఆఖరి ఓవర్? అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు చరిత్రాత్మక విజయం అందించింది. కాగా, అండర్– 19 టీ20 వరల్డ్?కప్? హిస్టరీలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం.

# అమ్మకాల ఒత్తిడిలోనే.. స్టాక్ మార్కెట్లను వీడని నష్టాలు

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లను నష్టాలు వీడటం లేదు. ఈ ఏడాది మొదలు సూచీలు ఒడిదొడుకుల్లోనే కదులుతున్నాయి. మెజారిటీ మదుపరులు లాభాల స్వీకరణకే పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 759.58 పాయింట్లు లేదా 0.98 శాతం పడిపోయి 76,619.33 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 228.30 పాయింట్లు లేదా 0.97 శాతం కోల్పోయి 23,203.20 దగ్గర నిలిచింది.అంతకుముందు వారంలోనైతే ఈ నష్టాలు ఇంకా ఎక్కువగానే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని, ముఖ్యంగా అమ్మకాల ఒత్తిడిలోనే ఇన్వెస్టర్లుంటారని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ ఈ ఆర్థిక సంవత్సరం (2024–25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్–డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాల ప్రభావం కూడా ట్రేడింగ్ సరళిని నిర్దేశించవచ్చన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి.




ఇక డాలర్‌తో పోల్చితే దారుణంగా దిగజారుతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ నష్టాలను పెంచుతున్నది. మరోవైపు గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమేనని చెప్పవచ్చు. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,900 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,500–23,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# ఈ క్రెడిట్ కార్డులతో అప్పు ఎంతైనా తీసుకోవచ్చు.. కానీ!

**అక్షిత ప్రతినిధి :**

అందరికీ ఇప్పుడు క్రెడిట్ స్కోర్, క్రెడిట్ హిస్టరీలు కీలకమైపోయాయి. పర్సనల్ బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం ఈ రెండింటి ఆధారంగానే మెజారిటీ లావాదేవీలు జరుగుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు వాటికున్న ప్రాధాన్యం ఏమిటన్నది? అయితే మీరెక్కడా ఇప్పటిదాకా రుణాలు తీసుకోకుంటే మీకు రుణ చరిత్రే (క్రెడిట్ హిస్టరీ) ఉండదు. రుణ ఎగవేతలున్నా క్రెడిట్ స్కోర్ బాగుండదు. అప్పుడు మీ లోన్ అప్లికేషన్లు, మీరు పెట్టుకున్న క్రెడిట్ కార్డ్ విజ్ఞప్తులు తప్పకుండా తిరస్కరణకు గురవుతాయి. మరి అలాంటప్పుడు ఏం చేయాలి?

### ఇదీ సంగతి..

క్రెడిట్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ బాగాలేనివారి ఆర్థిక అవసరాలకు సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు ఓ చక్కని పరిష్కార మార్గమని చెప్పవచ్చు. రుణ చరిత్ర, క్రెడిట్ స్కోర్లతో సంబంధం లేకుండా బ్యాంకులు ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులను జారీ చేస్తాయి.

### సెక్యూర్డ్ క్రెడిట్ కార్డు అంటే?

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులను నగదు పూచీకత్తుపైనే జారీ చేస్తారన్నది గుర్తుంచుకోవాలి. సహజంగా క్రెడిట్ కార్డు బకాయిల చెల్లింపుల్లో ఎగవేతలకు ఆస్కారమున్నప్పుడు బ్యాంకర్లు తమ రక్షణార్థం వీటిని కస్టమర్లకు ఇస్తూంటారు. దీనివల్ల కస్టమర్లు క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించలేకపోయినా బ్యాంకులకు నష్టం వాటిల్లదు. కార్డు కోసం పూచీకత్తుగా పెట్టిన నగదును ఆ బకాయిల కింద జమ చేసుకునే వెసులుబాటు ఉండటమే కారణం. కాబట్టి ఇలాంటి కస్టమర్ల విషయంలో బ్యాంకులు సేఫ్ జోన్‌లో ఉన్నట్టే. ఇక కార్డు పరిమితి రూ.50,000 కావాలనుకుంటే, అంతే మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రూ.3 లక్షలు లేదా రూ.5 లక్షలు కావాలన్నా.. అంతే మొత్తాలు డిపాజిట్ చేయాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మీరు చేసే డిపాజిట్లనుబట్టే మీరు పొందే క్రెడిట్ కార్డుకున్న రుణ పరిమితులు ఆధారపడి ఉంటాయి.

# ఆర్థిక ప్రగతికి ఆరు మెట్లు.. అదుపు తప్పారో ఇంక అంతే సంగతి!

ప్రతీ ఒక్కరికీ ఆర్థిక ప్రగతి అనేది అనివార్యం. అది లేకపోతే బతుకు బండి సజావుగా సాగదు మరి. అలాంటి ఆర్థిక ప్రగతికి ప్రధానంగా ఆరు మెట్లుంటాయి. వీటిని అధిరోహిస్తే మన కలల్ని సులభంగా సాకారం చేసుకోవచ్చు. ఆదాయం, ఖర్చులు, పొదుపు, మదుపు, బీమా, ప్రణాళికలే ఆ ఆరు కీలక మెట్లు. ఏ మెట్టు నుంచి అదుపు తప్పినా కిందకు పడిపోవడం ఖాయం. ఆదాయం సమృద్ధిగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా ఇట్టే చేరుకోవచ్చు. కానీ ఖర్చుల్ని కూడా అదుపులో పెట్టుకోవాలి. పొదుపునకు పెద్దపీట వేస్తూ ముందుకెళ్లాలి. పెట్టుబడులకు ప్రాధాన్యాన్నిస్తూ నిర్ణయాలు తీసుకోవాలి. బీమా కొండంత ధైర్యం. మనం లేని రోజున మనవాళ్లకి అదే భరోసా. వీటన్నింటినీ ప్రణాళికాబద్ధంగా అమలు చేయగలగాలి.



## గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండాపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షుడు కన్నబోయిన రాజు, ఉపాధ్యక్షుడు కోల రాకేష్, జనరల్ సెక్రెటరీ పాక మహేందర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేంద్ర రావు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెరా కళ్యాణ్ గౌడ్, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఖదీర్ మరియు ప్రధాన కార్యదర్శి రదరపు రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ మరియు ముఖ్య నాయకులు నాయకులు మాదారపు అశోక్ , సుధాకర్, కనుకుంట్ల అశోక్ తరల రాజు అనవత్తుల ముఖేష్ అనబత్తుల నరేష్ కనుకుంట్ల సతీష్ చంద్ర కనుకుట్ల శ్రావణ్ చంద్ర కనుకుట్ల మధుకర్ కొండ సంతోష్ పెద్దగోని సంతోష్ బొమ్మవాని రవి నూనె సుమన్ ఆవిరిల్ల లింగన్న అశోక్ తేరాల రాజు కన్నబోయిన రవి కోల వెంకటేష్ కోల అరవింద్ ఎనగందుల వినయ్ ఘర్షల నరేష్ రెడ్డబోయిన రాజు పున్నం వెంకన్న కొండ రమేష్ అలవాల శ్రీకాంత్ కేతన్ సోమయ్య అవిరిండ్ల అశోక్.

## సమస్యల పరిష్కారం కొరకు కదంతొక్కిన కల్లుగీత కార్మికులు

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి**

**కలెక్టర్ ఆఫీస్ ముందు మహా ధర్నా, కలెక్టర్ అధికారికి వినతిపత్రం అందచేత.**






**ములుగు అక్షిత బ్యూరో,**

కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ రాష్ట్ర కమిటీపిలుపు లో భాగంగా డి ఎల్ ఆర్ పంక్షన్ హాల్ నుండి సుమారు 200 మంది తో ర్యాలీగా బయల్దేరి మెయిన్ రోడ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు వెళ్లి అక్కడ ధర్నా చేశారు. కలెక్టరేట్ అధికారి కి వినతిపత్రం అందజేశారు . అనంతరం రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగాహాజరై న జిల్లా అధ్యక్ష కార్యదర్శి పులి నర్సయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుండెబోయిన రవి గౌడ్ లు మాట్లాడుతూ, గీత వృత్తి చేస్తున్నా కార్మికులందరికీ ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా సెప్టి మొకులు, బైక్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ కల్లు గీత సమస్య ల పైన ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ లో మాట్లాడిన విధంగా రద్దు అయినా సోసైటీ లు పునరుద్ధరణ చేసి ఎస్ టి సర్టిఫికెట్ లు జారీ చేయాలనీ అన్నారు. సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు, తాడి కార్పొరేషన్ నిధులు తక్షణమే విడుదల చేయాలనీ, ఎక్స్ గ్రేషియా విధానం సులభతరం చేయాలనీ అన్నారు. తాటి చెట్ల పెంపకం కోసం జీవో నంబర్ 560 ప్రకారం ప్రతి సోసైటీ కి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొని ఇవ్వాలని, యాభై సంవత్సరాలు నిండిన ప్రతి కల్లు గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ 4 వేలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఏరులై పారుతున్న బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనాగీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలనీ లేనిచో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమస్య ల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో లోడే శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, జక్కు రాజు గౌడ్, కాసగాని స్వామి గౌడ్, ఐదు మల్లు గౌడ్, బండపల్లి సాంబయ్య గౌడ్,బుర్ర జనార్దన్ గౌడ్, దేసిని రమేష్ ,బుర్ర ప్రభాకర్ గౌడ్, కోటగిరి సురేందర్ గౌడ్, పులి రమేష్ గౌడ్, మూల రత్నాకర్ గౌడ్, గునిగంటి శోభన్ గౌడ్, మంద రాజు గౌడ్, అరెల్లి వెంకన్న గౌడ్, దొమ్మటి రాజసమ్మయ్యగౌడ్, మునిగాల బాబు గౌడ్, అరెల్లి రవిగౌడ్, తడుక బీష్మ గౌడ్ తో పాటు 200 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ములుగు అక్షిత బ్యూరో,**

ఆదివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీం విగ్రహానికి జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్, డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్యలు పూలమాలవేసి ఆదివాసి సంక్షేమ పరిషత్ జండా ఊపి అనంతరం ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ఐ టి డి ఏ వరకు సుమారు 500 మంది ఆదివాసులతో ర్యాలీగా బయలుదేరి, ఐటీడీఏలో ధర్నా చేశారు. ఆదివాసి సమస్యల పరిష్కారానికై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ఏరియాలో జీ.ఓ ఎం.ఎస్ నెం.3 తో 29 శాఖల పై మినీ అసెంబ్లీ అయినటువంటి ట్రైబల్ అడ్వైజర్ కమిటీలో అసెంబ్లీ తీర్మానం చేసి చట్టంగా మార్చాలని ఐ.టి.డి.ఏ పి.ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనేం శ్రీనివాస్, ఉయిక శంకర్ , దనసరి రాజేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫలమయ్యాయని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



# ప్రశ్నించండి..చర్చ పెట్టండి...?

### ప్రజలు మోసపోయి..గోసపడుతున్నరు...!

### గతంలో ఎలా చేశాం..ఇప్పుడెలా ఉందో..? అని వివరించాలి...!!

### జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి**

**కాంగ్రెస్ ప్రభుత్వం చే స్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ఏ భయం లేకుండా ప్రశ్నించండి..మోసాలపై ప్రజల్లో చర్చ పెట్టాల శ్రేణులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జనగామ జిల్లా పార్టీ కార్యా లయంలో బచ్చన్న పేట, జనగామ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జన గామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు హాజరై దిశా నిర్దేశం చేశారు..ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి పాయింట్స్ :**





గతంలో ఎలా చేశాం..ఇప్పుడెలా ఉందో..? వివరంగా ప్రజలకు చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో మళ్లీ పాత రోజులు వచ్చాయని, వేరే రాష్ట్రా లకు బతకపోయే పరిస్థితి రానున్నదని చెప్పారు. ఎవరూ ఆగం కావద్దని, ఆగం చేయాలని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టండి. పార్టీతో పాటు ప్రజల్లో పేరుంటేనే ఎన్నికల్లో గెలవగలుతాం.పార్టీని బలోపేతం చేసుకుంటూ బలంగా ఉండాలి. ఎక్కడికైనా వెళ్తే ప్రజలు మనల్నే గౌరవిస్తున్నారు.కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల్లో అభ్యర్థులను గెలిపించుకుందాం..కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రేషన్ కార్డులు ఇస్తామని నమ్మించి వాగ్దానం చేశారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తే గొప్పగా ఈరోజు మేం ఇందిరమ్మ ఇండ్లు ఇష్టమని చెప్పి వాగ్దానం చేశారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రుణమాఫీ రూ.2 లక్షలు చేస్తామన్నారని, ఎవరికి వచ్చినయ్..? అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం రైతు బంధు 10వేలు ఇచ్చింది. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తా అన్నారని, నమ్మించి అది కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కూలీలందరికి 12వేలు ఇస్తామని చెప్పారు..కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పేరుతో ప్రజలను ఆగం చేస్తున్నది..ప్రజాపాలనలో 80లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో పది శాతం పేర్లు రాలేదు.. 18లక్షల మంది మాత్రమే అర్హులు ఉన్నారని తేల్చి చెప్తున్నారు. ఇవాళ జనగామ జిల్లాలో 34వేలమంది అర్హులు ఉన్నారని చెప్తున్నారు.బీఆర్ఎస్ ప్రశ్నించడం వల్లే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగిస్తామని ప్రకటించారు..అన్ని పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం అయిన ప్పుడు కార్డులు పూర్తిస్థాయిలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రేషన్ కార్డు కోసం 80లక్షల మంది దారిదాపుగా దరఖాస్తులు వస్తే అందులో కేవలం 6లక్షల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇస్తామని చెప్తున్నారు..మిగితావీ ఇవ్వమని ఆల్రెడీ రేషన్ కార్డు జాబితాను రిలీజ్ చేశారు. ఈ 6లక్షల మందిలో 2శాతం ప్రస్తుతం ఇస్తామని, మిగితావి తరువాత ఇస్తామని చెప్తున్నారు..మంత్రులు అందరూ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నార ు.రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇవ్వకపోతే వారిని గ్రామ సభలోనే మీ ముందు కూర్చొని బెడుతాం. అర్హులలైన అందరిని కలెక్టర్ల యొక్క ఆఫీస్ ల ముందు కూర్చొని పెడుతాం.ఏమి అయితే వాగ్దానం చేసారో అది వెంటనే రాజ కీయాలకు ఆతీతంగా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం..ఇవ్వకపోతే మెడలు వంచి ఇప్పి స్తామని తెలియచేస్తున్నాం..సాగు యోగ్యమైన భూమిలో కోటి 52లక్షల ఎకరాలకు 12విడతలుగా 80వేల కోట్లు రైతుల అకౌంట్ లో వేసాము.నిబంధనలు పెట్టి ప్రభుత్వంకి కోతలు పడుతాయి..పేదల తరుపున బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి నిలదీస్తాం..ఇవ్వకపోతే పోరాటం చేస్తాం...

# పకడ్బందీగా పథకాలు అమలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వ 4 పథకాలు అందించేలా గ్రామసభలు పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ నియోజకవర్గం తహసీల్దార్లు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ తహసీల్దార్లు మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు చేసేందుకు ఈ నెల 25 వరకు అర్హులైన ప్రతీ పేదవాడిని గుర్తించేందుకు గ్రామ సభలు విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసమే 75,300 దరఖాస్తులు రాగా విచారణ పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డుల కోసం 10,600 దరఖాస్తులు రాగా పూర్తి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తు చేసుకున్న వారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండి 20 పనిదినాలు పని చేసిన వారే అర్హులన్నారు. మండలంలో గ్రామాలవారిగా మున్సిపాలిటీలో వార్డువారిగా సభలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ ఒక టీం 4 గ్రామాలు, మున్సిపాలిటీలో ఒకటేం 4 వార్డులలో సభలు నిర్వహిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, సురేష్, పుష్పలత, శ్రీనివాస్, ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, మోహిస్సిన్, మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్, ఎంపీఓ ఎం.రమేష్, పిఆర్ ఎఇ రాందాసు, ఆర్ఐలు టీ.రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంలు పాల్గొన్నారు.



## అలరించిన సినీ స్వరాభిషేకం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబులను స్మరించుకుంటూ దాదాపుగా 10గంటలు పాటలు పాడటం చాలా గొప్ప విషయమని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, రంగయ్య అన్నారు. రాజేందర్, అడ్వకేట్ రఘురామరావు మాట్లాడుతూ మిర్యాలగూడ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ వివిధ జిల్లాల నుండి వచ్చిన గాయనీ గాయకులు చాలా అద్భుతంగా పాటలు పాడారని టీవీలలో వస్తున్న స్వరాభిషేకానికి ఏమాత్రం తీసిపోదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆశించారు. కార్యక్రమ అనంతరం మిర్యాలగూడ కళావేదిక వారు గాయనీ గాయకులను శాలువా, మెమంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మిర్యాలగూడలో ఇప్పటివరకు 7 స్వరాభిషేకాలు నిర్వహించామని వెన్నంటి ప్రోత్సహిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏలె సత్యనారాయణ, ఎం సత్యనారాయణచారి, శ్రీనివాసచారి, మురళీధర్ కందుకూరి సుదర్శన్, గాయని గాయకులు తడకమళ్ల ఎర్రాంరంగారావు ప్రతాప్ సత్యనారాయణ, ఎల్లయ్య, నాగరాజు, గాని శ్రీనివాస్ దుర్గా సౌజన్య పద్మశ్రీ, సుజాత శోభారాణి చందన, మౌనిక, సరస్వతి, నాగమణి, మైథిలి, విజయ ట్రాక్ సత్య పైల, అండాలు, రవి, హాఫీజు ద్దీన్,రమణ, అహరోన్, మోహన్ రావు, రమేష్ శర్మ, రచయిత చింతామధు రాజరత్నం పాల్గొన్నారు.





# మార్కెట్ అభివృద్దే నా ధ్యేయం

## చైర్మెన్ శంకర్ రెడ్డి

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

వ్యవసాయం మార్కెట్ లో రైతుల కు కనీస వసతుల కల్పనకు పాలక మండలి సహకారంతో కృషి చేస్తానని శాలిగౌరారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి అన్నారు. మార్కెట్ పాలక మండలి నూతనంగా ఏర్పడిన సందర్భంగా మొదటి పాలక మండలి సమావేశం సోమవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి చీనానాయక్ అధ్యకతన జరిగింది. ఈ సందర్భంగా కమిటీ డైరెక్టర్ల పరిచయం, మార్కెట్ అభివృద్ధి, నూతనంగా నిర్మించిన కార్యాలయం ప్రారంభం గురుంచి సమావేశం లో చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారం తో మార్కెట్ ను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఛైర్మెన్ శంకర్ రెడ్డి అన్నారు. రైతుల ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా మార్కెట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.మార్కెట్ అభివృద్ధి పథం లో తీసుక రావడానికి డైరెక్టర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశం లో వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా,డైరెక్టర్లు పడాల రమేష్,కుతాటి సోమయ్య, తాందారి సత్తయ్య,రాజుల శ్రీనివాస్, గైగుళ్ల అవిలయ్య, దేవర్కొండ జయరాజు, బండపల్లి అంజమ్మ, షేక్ లతీఫ్, బోడ దానయ్య,లక్ష్మి నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# జాబిలమ్మ నీకు అంత కోపమా అంటున్న ధనుష్

తమిళంలో విలక్షణ కథానాయకుడిగా గుర్తింపును తెచ్చుకున్నారు ధనుష్. మరోవైపు దర్శకుడిగా కూడా ఆయన చక్కటి ప్రతిభ కనబరుస్తుంటారు. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన పాండి, రాయన్ చిత్రాలు భారీ విజయాల్ని సాధించాయి. తాజాగా ఆయన దర్శకత్వం వహిస్తున్న తమిళ చిత్రాన్ని 'జాబిలమ్మ నీకు అంత కోపమా..' పేరుతో తెలుగులో విడుదల చేయబోతున్నారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదలకానుంది. పవీష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతాన్నందిస్తున్నారు.

# కోపంగా చూడకే కొట్టినట్టు..

యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రూబా'. విశ్వకరుణ్ దర్శకుడు. శివమ్ సెల్యూలాయిడ్స్, సారెగమ మ్యూజిక్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. 'అగ్గిపుల్లె..' అనే తొలి గీతాన్ని ఇటీవల విడుదల చేశారు. 'అగ్గిపుల్లె అలా గీసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు..' అంటూ చక్కటి మెలోడీతో ఈ పాట సాగింది. సామ్ సీఎస్ ఈ గీతానికి స్వరాల్ని అందించారు. లవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, 'క' తర్వాత కిరణ్ అబ్బవరం నుంచి వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలేర్పడ్డాయని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, నిర్మాతలు: రవి, జోజో జోస్, దర్శకత్వం: విశ్వకరుణ్.






# గ్రీన్ శారీతో వలపుగాలం వేస్తున్న ప్రగ్యాజైస్వాల్

# ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ 'ప్రేమంటే'

ప్రియదర్శి, ఆనంది జంటగా నటిస్తున్న 'ప్రేమంటే' చిత్రం శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సినిమా ద్వారా నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రముఖ యాంకర్ సుమ కీలక పాత్రను పోషిస్తున్నది. శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌పై 'థ్రిల్లు ప్రాప్తిరస్తు' అనే ట్యాగ్‌లైన్ ఆసక్తిని పెంచుతున్నది. ముహూర్తపు సన్నివేశానికి హీరో రానా క్లాప్‌నివ్వగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విఛాన్ చేశారు. 'ఆహ్లాదభరితమైన ప్రేమకథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది. ప్రియదర్శి పాత్ర వైవిధ్యంగా ఉంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, రచన-దర్శకత్వం: నవనీత్ శ్రీరామ్.



# వరుణ్‌తేజ్ హారర్ కామెడీ చిత్రం



యువ హీరో వరుణ్‌తేజ్ కొత్త చిత్రాన్ని ప్రకటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మించబోతున్న ఈ సినిమాకు మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తారు. ఆదివారం వరుణ్‌తేజ్ పుట్టిన రోజు సందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫైర్ డ్రాగన్ లోగోతో, అక్షరాలతో పోస్టర్ ఆసక్తినిరేకెత్తించేలా ఉంది. 'వెన్ హంటింగ్ టర్న్స్ హిలారియస్' అనే ట్యాగ్‌లైన్ కథాంశం గురించి తెలియజేస్తున్నది. ఇండో-కొరియన్ హారర్ కామెడీ జోనర్‌లో అడ్వెంచరస్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. మార్చిలో సెట్స్‌మీదకు వెళ్లనున్న ఈ సినిమాకు తమన్ సంగీతాన్నందించనున్నారు.



# ఏకకాలంలో తొమ్మిది సినిమాలు!

'సినీరంగంలో 52 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉంది. వృత్తిపట్ల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఇది సాధ్యమైంది. ఆఖరిశ్వాస వరకు షూటింగ్‌లోనే ఉండాలని కోరుకుంటున్నా' అన్నారు సీనియర్ నటుడు వీకే నరేష్. నేడు ఆయన జన్మదినం. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ '2025 నా కెరీర్‌లో బిజీయెస్ట్ ఇయర్ కాబోతున్నది. తొమ్మిది సినిమాలు ఏకకాలంగా షూటింగ్‌లో ఉన్నాయి. ఇందులో రెండు చిత్రాల్లో లీడ్ రోల్స్ చేస్తున్నా' అన్నారు.

# జర్నలిస్టుకు పరామర్శ



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన మన తెలంగాణ దినపత్రిక హుజూర్ నగర్ రూరల్ రిపోర్టర్ ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.విషయం తెలుసుకొని సర్వారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు ఆయన ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని,విలేఖరి కుటుంబానికి భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్నాటి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ,మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం నాడు ఖమ్మం లోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సతీమణి చిన్నమ్మ వారి కుమారుడు భవ్యతేజ నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్ కృష్ణయ్య సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు కొండబాల కోటేశ్వరరావు మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నల్లమల వేంకటేశ్వరరావు మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామూర్తి తాళ్లూరి జీవన్ కుమార్ ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ దండా జ్యోతి రెడ్డి టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ కొత్తారి రాఘవరావు వాసిరెడ్డి నాగేశ్వరరావు బిక్కి కృష్ణప్రసాద్ రంగిశెట్టి కోటేశ్వరరావు బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు వంకాయలపాటి లచ్చయ్య మంకెన రమేష్ బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్ మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్విని, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# శబరిమల అయ్యప్పస్వామి ఆలయం మూసివేత




**శబరిమల, అక్షిత ప్రతినిధి:**

కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

# మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

## మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన స్థానికులు

## ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

ల నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ? గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు. గ్రామంలోనికి పోలీసులను రానీయకుండా ముళ్లకంచెలు వేశారు. మైలారం గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. దీంతో మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన కొనసాగుతోంది. అయితే రైతులు, గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అక్రమ అరెస్టులు ఆపాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. గ్రామానికి పోలీసులు రాకుండా కంచె ఏర్పాటు చేశారు. మైలారం గ్రామంలో ఉండే గుట్టపై క్వార్ట్జ్ ఖనిజాలను మైనింగ్ చేసేందుకు అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా అక్కడ మైనింగ్ జరుగుతోంది. అనుమతుల నియమాలకు వ్యతిరేకంగా ఈ మైనింగ్ జరుగుతోందని పేర్కొంటూ గ్రామస్తులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. మైనింగ్‌పై ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని, గ్రామ తీర్మానం కూడా ఫేక్‌గా సృష్టించి మైనింగ్ జరుపుతున్నారని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఇటీవల హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ హరగోపాల్ కూడా సంఘీభావం తెలిపారు. దీంతో సోమవారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని గ్రామ సభ తీర్మానించింది. దీనికి హరగోపాల్‌ను ముఖ్య అతిథిగా పిలిచారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం తెల్లవారుజాము 4 గంటలకు గ్రామానికి వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మహిళలు గ్రామంలో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి పోలీసులు రావద్దంటూ మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసన చేపట్టారు. చాలా కాలంగా మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో మైలారం గ్రామంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. మైలారం మైనింగ్ వెలికితీత కార్యక్రమాన్ని నిలిపివేయాలని గత మూడు నెలలుగా ఆ గ్రామస్తులు శాంతియుత పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని మహిళలను, రైతులను అరెస్ట్ చేశారు. అలాగే అచ్చంపేటలో ఉన్న మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.

# రాహుల్‌గాంధీకి ఊరట

## క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# కారణం లేకుండానే కేసులో ఇరికించారు

## ఆర్జీకర్ ఆస్పత్రి కేసులో దోషి సంజయ్ వాదన

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్ కోర్టులో తన వాదనను వినిపించాడు. శిక్ష ఖరారు చేయడానికి ముందు తన వాదనను వినిపించుకోవడానికి జడ్జి అతడికి అవకాశం కల్పించారు. తాను ఏ నేరం చేయలేదని ఈ సందర్భంగా సంజయ్ కోర్టుకు వెల్లడించాడు .'నేను ఈ నేరం చేయలేదు. ఏ కారణం లేకుండానే నన్ను ఇందులో ఇరికించారు. నన్ను దోషిగా నిలబెట్టారు. ఈ కేసుకు సంబంధించి పలు ఆధారాలు ధ్వంసమ య్యాయని నేను విన్నాను. నన్ను ఇరికించారో, లేదో దానిని బట్టి మీరే నిర్ణయించుకోండి. నాతో బలవంతంగా కాగితాలపై సంతకాలు చేయించారు. నేను అమాయకుడిని. నేను ఎప్పుడూ రుద్రాక్ష ధరిస్తాను. నేను నేరం చేసి ఉంటే.. అవి ఘటనాస్థలంలోనే ఊడిపోయి ఉండేవి. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మీరు ఇవన్నీ చూశారని అన్నాడు. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌ను కోర్టు దోషిగా తేల్చింది. అయితే, సోమవారం సీల్దా కోర్టు అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ మీరు ఏదైనా చెప్పాలనుకుంటున్నారా అని ప్రశ్నించగా.. సంజయ్ రాయ్ మాట్లాడుతూ.. వారు నన్ను బలవంతంగా పత్రాలపై సంతకం చేయించారు.. నేను నిర్దోషిని అని పేర్కొన్నాడు.ఏ కారణం లేకుండా నన్ను ఈ కేసులో ఇరికించారు అని నిందితుడు సంజయ్ రాయ్ పేర్కొన్నాడు. నేను ఎప్పుడూ రుద్రాక్ష గొలుసు ధరిస్తానని ముందే చెప్పాను.. నేను నేరం చేసి ఉంటే, అది నేరం జరిగిన ప్రదేశంలో విరిగిపోయేది.. పోలీసులు, సీబీఐ అధికారులు నన్ను మాట్లాడనివ్వలేదు.. చాలా కాగితాలపై నన్ను బలవంతంగా సంతకం చేయించుకున్నారు.. అలాగే, వాళ్లు నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టులో సంజయ్ రాయ్ చెప్పాడు. ఇక, సంజయ్ రాయ్ స్టేట్‌మెంట్‌లకు జడ్జి అనిర్బన్ దాస్ సమాధానమిస్తూ.. నాతో మాట్లాడేందుకు దాదాపు సగం రోజుల సమయం ఇచ్చాను.. మూడు గంటల పాటు నీ మాటలు విన్నాను.. నా ముందు సమర్పించిన అభియోగాలు, సాక్ష్యాలు, పత్రాలు, సాక్షులు అన్నీ పరిశీలించా.. వాటి ఆధారంగానే నిన్ను దోషిగా గుర్తించాను అని పేర్కొన్నారు. మీరు ఇప్పటికే దోషిగా నిరూపించబడ్డారని వెల్లడించారు.

# జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

## ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు

## విచారణ 27వ తేదీకి వాయిదా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరపు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరపు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది. పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్?కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు. డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు విన్న ఐదుగురు జడ్జిలు ఎలాంటి నిర్ణయం వెల్లడించకుండానే ట్రాన్స్‌ఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వినిపించారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని.. వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపు న్యాయవాది కోరారు.

# రికార్డు సృష్టించిన డేర్‌డెవిల్స్ టీమ్

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

: ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పని తీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్య ప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1935 నుంచి ఇప్పటి వరకూ డేర్‌డెవిల్స్ టీమ్.. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీ డే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

# దావోస్ చేరుకున్న సిఎం చంద్రబాబు

## ఘనంగా స్వాగతించిన ఎన్నారై పోరమ్ సభ్యులు

**అమరావతి,అక్షిత ప్రతినిధి:**

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనడానికి నిన్న అర్ధరాత్రి న్యూఢిల్లీ నుండి బయలుదేరిన ఏపీ సీఎం చంద్రబాబు బృందం సోమవారం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు కలిసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. సీఎంతోపాటుగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. జ్యూరిచ్‌లో పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సమావేశం కానుంది. మరోవైపు దావోస్ సదస్సుకు వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు ఎయిర్‌పోర్టులో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కాసేపు ముచ్చటించుకున్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల సీఎంలు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. రేవంత్‌రెడ్డి వెంట తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. మరోవైపు జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబు బృందానికి ఎయిర్‌పోర్టులో యూరప్ తెదేపా ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు, లోకేశ్‌తో ఎన్ఆర్ఐ తెదేపా నేతలు ఫొటోలు దిగారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఆలోచింపజేసిన సంకల్పం నాటిక



వార్త 8లో

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 21 జనవరి 2025 పేజీలు : 8

# ప్రతి పేదకు పథకాలు చేరాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వ 4 పథకాలు అందించేలా గ్రామ సభలు నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలు చేసేందుకు ఈ నెల 25 వరకు అర్హులైన ప్రతీ పేదవాడినీ గుర్తించేందుకు గ్రామ సభలు విజయవంతం చేయాలని సూచించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడు లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, సురేష్, పుష్పలత, శ్రీనివాస్, ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, మోహిస్సిన్, ఎంపిఓ ఎం.రమేష్ లు పాల్గొన్నారు.



## ఘనంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు

వార్త 8లో



## గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

వార్త 8లో

## అర్హుల జాబితాలో పేర్లు లేకుంటే ఆందోళనొద్దు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో

## కష్టపడి చదివి... పైకి రావాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



## ఫార్మసిని ప్రారంభించిన సాయిబాబా

వార్త 8లో

# కష్టపడి చదివి... పైకి రావాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సమాజంలో ఉన్నత స్థానం సాధించేందుకు బాగా కష్టపడి చదివి పైకి రావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం అయన కనగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు .పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, చదువు ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ విద్యా భారతి పాఠశాలలో కొన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా మరుగుదొడ్లకు ఇబ్బంది గా ఉందని, అలాగే వాటర్ ట్యాంక్ కావాలని కోరగా, తక్షణమే మంత్రి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో టాయిలెట్స్ తో పాటు, మినీ వాటర్ ట్యాంక్ ను చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో సాయంత్రం సమయంలో కొంతమంది అల్లరి మూకలు పాఠశాలలో చొరబడుతున్నారని తెలుపగా, తక్షణమే వారిపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి కనగల్లు జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆర్డీవో అశోక్ రెడ్డి , ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ గణేష్, కనగల్ తహసిల్దార్ పద్మ, ఉన్నారు.

# సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రం నక్కగూడెం గ్రామంలో సోమవారం రోజున సిసి రోడ్లు శంకుస్థాపన చేయడం జరిగింది . గ్రామాల్లో అభివృద్ధి లో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సిసి రోడ్లు ఒకదాని తర్వాత మరొకటి వేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



చిలకల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సిహెచ్ గోపి గ్రామ కార్యదర్శి రవి , మాజీ ఎంపీటీసీ తోట అంజయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు శంకరాచారి , పిఏసిఎస్ మాజీ చైర్మన్ జెట్టి నాగిరెడ్డి ,శ్రీను నాయక్ ,మాజీ సర్పంచ్ కాశయ్య, రుక్మ తదితరులు పాల్గొన్నారు .

# అర్హుల జాబితాలో పేర్లు లేకుంటే ఆందోళనొద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి, అర్హుల జాబితాలో పేర్లు లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమె మాట్లాడుతూ...... గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు.ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు ,పరిసరాలను శుభ్రత, ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని, అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో ఈ అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు . అన్నీ పథకాలకు సంబంధించి టాకింగ్ పాయింట్స్ ను అలాగే,ఆయా పథకాల కింద అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించి గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు. గ్రామసభల లో తీర్మానం నమోదు చేయడం, అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత , డేటా ఎంట్రీ ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని ,ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. రైతు భరోసా పథకంలో భాగంగా గ్రామ సభలలో వ్యవసాయ యోగ్యం కానీ, అర్హతలేని జాబితాను చదివి వినిపించాలని చెప్పారు. అలాంటి వాటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేసుకొని గ్రామసభ తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో లాగిన్ ద్వారా జిల్లా స్థాయికి, తద్వారా రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఇదివరకే ఉన్న రేషన్ కార్డులలో కొత్తగా పేర్లను జోడించేందుకు తహసిల్దారు లాగిన్ ద్వారా డిఎస్ఓ, జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో పేర్ల జోడింపుకు సుమారు 77000 దరఖాస్తులు లాగిన్ లో ఉన్నాయని, వీటన్నింటిని గ్రామసభలలో చదివి వినిపించి ఒకవేళ ఎవరైనా లేనట్లయితే గ్రామసభ ఆమోదంతో అలాంటి పేర్లు తీసివేయాలని చెప్పారు. అలాగే రేషన్ కార్డుల కోసం ఎవరైనా దరఖాస్తు ఇస్తే తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించాలని, ఇందులో ఇల్లు నిర్మించుకునేందుకు జాగా ఉండి అర్హత ఉన్న వారి జాబితా,జాగా లేక ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు అర్హత ఉన్న వారి జాబితాలను వేరువేరుగా చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు ఇస్తే స్వీకరించాలని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్రస్థాయి నుండి వచ్చిన అర్హుల జాబితాను చదివి వినిపించాలని, ఒకవేళ ఈ పథకం కింద అర్హుల జాబితాలో పేర్లు ఉండి ఎవరికైనా భూమి ఉన్నట్లు తెలిసి అభ్యంతరాలు వస్తే ఆభ్యంతరాలను స్వీకరించి పది రోజుల్లో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచొద్దని, జిల్లా స్థాయి ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించాలని, ఒకవేళ రాష్ట్ర స్థాయికి పంపించేవి రాష్ట్ర స్థాయికి పంపించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా అన్ని బృందాలకు వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ,గ్రామ సభలలో కొత్త దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, గ్రామ సభల సందర్భంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి గ్రామ సభల నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని చెప్పారు.పత్యేక కలెక్టర్ నటరాజ్ , డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం 105 మంది దరఖాస్తుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.



# అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయం...!





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్..

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.సోమవారం, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో చివరి రోజున కొనసాగుతోన్న కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డుల) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? వృత్తి పరంగా ఏం చేస్తారు? మీ-సేవాలో ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు? ఏమైనా వ్యవసాయ భూములు ఉన్నాయా? సాగు చేస్తున్నారా? వంటి తదితర వివరాలపై ఆరా తీశారు.అలాగే ఈ పథకాల సర్వే ప్రక్రియలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని, సభలకు అనువైన స్థలాన్ని గుర్తించి, బ్యానర్ లు, మౌలిక సదుపాయాల వంటి తగిన ఏర్పాట్లు



చేయాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శించే లబ్ధిదారుల ముసాయిదా జాబితాపై ప్రజలతో మమేకమై చర్చించి, వారి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం డ్రోన్ సర్వే ప్రారంభం...!






## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామకు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనుండగా, ఇందుకు సంబంధించిన డ్రోన్ ఏరియల్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్‌ల తయారీ కోసం జనగామ మున్సిపాలిటీని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కోసం డ్రోన్ ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు.పట్టణానికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించేందుకు గాను డ్రోన్ కెమెరాలతో పాటు అధునాతన సాంకేతికతతో వివిధ విభాగాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుందని, స్పష్టమైన దృశ్యమాధ్యమ డాక్యుమెంటేషన్ తో బేస్ మ్యాప్‌లను రూపొందించవచ్చని, ఈ ఖచ్చితమైన మ్యాపింగ్ తో భవనాలు, రోడ్లు, నీటి వనరులు, ఉద్యాన వనాలు, మురుగు కాలువల వ్యవస్థలను కనుగొనడంలో, సమగ్ర ప్రణాళిక ద్వారా నిర్వహణ, అభివృద్ధిని సులభతరం చేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జమున,కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వార్డులలో గ్రామసభలు నిర్వహించాలి..

## అర్హులైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. కమిషనర్..






**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు అన్నారు. దుండిగల్ పురపాలక పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అనగా 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వార్డు సభలను నిర్వహించాలి ఈ వార్డ్ సభ కు సంబంధించిన ఆఫీసర్స్ ప్రజల వద్ద నుండి, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డ్ సర్వే, రైతు భరోసా, ఆత్మీయ భరోసా కు, సంబంధించిన అప్లికేషనులు వెరిఫై చేయడం జరుగుతుంది తీసుకోవడం జరుగుతుంది,ఈ వార్డు సభ నందు ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన వారి యొక్క వివరాలు తీసుకోవడం జరుగుతుంది కావున అర్హులైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు, దుండిగల్ గండి మైసమ్మ మండల తహసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్,టి.పి.ఓ బి సంజన,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవోస్ నూతన కార్యవర్గం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటు కాబడిన సందర్భంగా సోమవారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారి నూతన కార్యవర్గంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మరియు అడిషనల్ కలెక్టర్ శ్రీజ ని ఖమ్మం బిల్డింగ్ ఐడిఓసి లో మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారంలో ఇరువురి సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ ట్రెజరర్ వల్లపు వెంకన్న వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్ కరణ్ సింగ్ వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్ బూస చంద్ర శేఖర్ ఏలూరి హరికృష్ణ కోనార్ జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ ఖమ్మం నగర శాఖ కమిటీ నుండి శంకర్ నెల్లూరి రవి పవన్, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు లింగమూర్తి మధిర యూనిట్ అధ్యక్షులు గుర్రం శ్రీను సుధాకర్ పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

## - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
## - మాజీ ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి





**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాసరెడ్డి అన్నారు సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన కుటుంబాలకు 18 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాజీ ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి వెన్నంటూ ఉంటూ మా సహాయ సహకారాలు అందిస్తామని ఎల్లవేళలా మీకు తోడ్పాటున అందిస్తామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోరైతు అధ్యక్షుడు మల్లారెడ్డి,మల్లేష్, కరుణారెడ్డి, రంగారెడ్డి, అశోక్ రెడ్డి, లింగయ్య, శివుడు, కృష్ణ, భువనేశ్వర్, శ్రీను, భీష్మబాల మల్లేష్, దశరథ్,శ్రీకాంత్ నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాల అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందులో నుంచే కొంత మందినే లబ్ధిదారులను గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదన్నారు. దరఖాస్తు నుంచి కోతలు విధించ కుండా రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల మార్గదర్శకాలు ఆ గ్రామ పంచాయతీ సభ ద్వారా ప్రజలకు క్లుప్తంగా వివరించాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12000 లను వ్యవసాయ యోగ్యమైన భూమిలకు మాత్రమే అని ఈ పథకం వర్తిస్తుందని తెలుపడం శోచనీయం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లల పథకం గ్రామ పంచాయతీ సభ ద్వారా ఎంపిక చేసి సంబంధిత జాబితాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలను కాపాడిన సిద్దిపేట పోలీసులు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి తోట బావి స్థలంలో చిన్న పట్నం వద్ద గుంపులో స్పృహతప్పి పడిపోయిన వృద్ధురాలను గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్నా ఏఆర్ కానిస్టేబుల్ రజనీకాంత్ వెంటనే ఆమెను ఎత్తుకుని బయటకు వచ్చి పక్కనే ఉన్న మెడికల్ సిబ్బందిని పిలిపించి చికిత్స చేయించి స్పృహ వచ్చిన తర్వాత అక్కడ నుండి క్షేమంగా పంపించడం జరిగింది. చిన్న పట్నానికి వచ్చిన భక్తులు పోలీసులు అందిస్తున్న సేవలను కొనియాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే కుమారస్వామి తల్లి పోలే ఎల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధులు, బి ఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సహాయ కార్యదర్శి తౌడిశెట్టి రామారావు, రాయపర్తి మాజీ ఎంపీటీసీ అయిత రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండి యూసుఫ్, నాయకులు చిన్నాల ఉప్పలయ్య, చందు మల్లేష్, గుడ్ల గురునాథం, కస్రబోయిన రాజు, సంకినేనీ ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు ఆదర్శప్రాయం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తడికమళ్ళ నాగేశ్వరరావు -స్వాతి దంపతులు కుమారులు మనీష్ మనోజ్ లు పుట్టుకతోనే శారీరక వైకల్యంతో బాధపడుతున్నారని పత్రికల ద్వారా తెలుసుకొన్న అమెరికాలో ఉంటున్న మద్దినేని రవి (మద్దినేని ప్రసాదరావు కమల కుమారుడు) మరియు వారి మిత్రబృందం అమెరికా నుండి రెండు లక్షల రూపాయలు హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఖమ్మం వారికి పంపించడం జరిగింది. ఇట్టి 2 లక్షల రూపాయల చెక్కును హెల్పింగ్ హ్యాండ్ సంస్థ వారు అదనపు కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయమైనది. ఈ కార్యక్రమంలోమద్దినేని ప్రసాదరావు కమల దంపతులు పిఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు రిటైర్డ్ ఉపాధ్యాయులు సిరిపురపు రమనారావు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి సహాయం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

రాసులాబాద్ గ్రామానికి చెందిన బుధువులసోమమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీకాంత్ గౌడ్ 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల పరశురాములు, ఎండి వహీద్, జనగాం ఆంజనేయులు పాల్గొన్నారు.



# ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,2వేల నగదు పంపిణీ

హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణ పరిధిలోనీ చైతన్య కాలనిలో అద్దె గదిలో జీవిస్తున్న కాసార్ల సత్యనారాయణ వృత్తి రీత్యా ఆటో కార్మికుడు తనకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్నా వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా సత్యనారాయణ కుటుంబానికి సోమవారం 50 కేజీల బియ్యం, 2వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడం, సాటి మనిషికి సాయం చేయడంలో ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చెయ్యడానికి ముందుకు రావాలి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు సులువ



చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, పారా సాయి, దగ్గుపాటి బాబురావు , రెడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు, పగిడి నాగేంద్రబాబు, ఉ%శీ%డేటి కిషోర్, నాగన్న, నవీన్, , ఇంజమురి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లలో ప్రజల అవస్థలు



## డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.

హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ అభివృద్ధి,ఉపాధి పథకాలకు ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడానికి చర్యలు చేపట్టడంతో గతంలో ఆధార్ కార్డులో నమోదు చేసుకున్నప్పుడు ఆధార్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరించి నిరక్షరాస్యులు పేద ప్రజల వివరాలను చాలావరకు తప్పులుగా నమోదు చేసి ఉండటం వలన అట్టి పేదవారు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలు పొందలేక అనర్హులుగా మిగిలి పోయారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డులో నమోదైన తప్పులను వివరాలను సరి చేసుకొని సక్రమమైన వివరాలను నమోదు చేసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలను పొందాలని కోరడంతో హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రజలు తమ పనులు మానుకొని ఆధార్ సెంటర్ల చుట్టూ సంబంధిత ఆధారాల ప్రతులతో తిరుగుతున్నప్పటికీ ఆధార్ సెంటర్ల నిర్వాహకులు కేవలం ఆధార్ కార్డు అప్డేట్ మాత్రమే చేస్తున్నారు. ఆధార్ లో నమోదైన తప్పులను సరి చేయడం లేదని ఆరోపించారు . ఆధార్ సెంటర్ ల నిర్వాహకులు ఆధార్ లోని తప్పులను సరి చేయకపోవడంతో వివిధ ప్రాంతాలలోని ఆధార్ సెంటర్ల చుట్టూ ప్రజలు ప్రతిరోజు తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేకపోతున్న విషయం హుజూర్ నగర్ ఆర్డీవో కు,తహసిల్దార్ కి మున్సిపల్ కమిషనర్ కి సోమవారం డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ కలిసి వినతి పత్రం అందించారు.



# ఎమ్మార్పీఎస్ చేర్యాల పట్టణ కమిటీ ఎన్నిక



చేర్యాల జనవరి 20 అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మల్లిగారి యాదయ్య ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కమిటీ వేయడం జరిగింది. ఎన్నికైన వారిలో చేర్యాల పట్టణ అధ్యక్షులుగా భూమిగారి మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల కిషోర్, అధికార ప్రతినిధిగా మల్లిగారి ఆదిత్య, జనరల్ సెక్రటరీ బసవగళ్ళ వంశీ, జాయింట్ సెక్రెటరీ గంధమాల మహేష్, క్యాషియర్ పోతుగంటి హేమంత్, మరియు భూమిగారి విష్ణు, పోతుగంటి సాయి, భూమి గారి మధు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భూమిగారి మనోహర్, సనువాల ప్రసాద్, భూమిగారి కరుణాకర్, రామగాళ్ల నాగరాజు,భూమిగారి దామోదర్, మల్లిగారి నర్సింలు, బసవగల్ల నరసయ్య, మల్లిగారి మహేందర్,మల్లిగారి సూర్యయ్య, శ్రీధర్, పోతుగంటి కరుణాకర్, బసవల్ల నవీన్, ఎర్రమైసగల గణేష్, మల్లిగారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన ధరావత్ గోపి తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతం కారణంగా మృతి చెందాడు. సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గోపి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందచేసి వారికి ఎలాంటి సహాయం అవసరమైన అందజేయడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడి కరెంటు ప్రమాదాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అధికారులు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య నాయక్ వర్దన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, పుల్లూరి దామెందర్ మండల నాయకుడు చెరుకూరి నాగేశ్వర్ రావు, గ్రామ పార్టీ నాయకుడు బాధ్రు నాయక్, మాజీ సర్పంచ్ సోము నాయక్, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉద్యోగులకి, ప్రజలకి కలెక్టరేట్ లో ప్రత్యేక బ్యాకింగ్ సేవలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

ఉద్యోగులు, ప్రజల కొరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా బ్యాంకింగ్ సేవలుప్రారంభించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్ బి ఐ ఇంటెన్సివ్ బ్రాంచ్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాష్ లావాదేవీలు అలాగే సాయంత్రం 6 గంటల వరకు క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు, ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ట్రెజరి ద్వారా జరిగే



ప్రభుత్వ లావాదేవీలు ఈ బ్యాంక్ ద్వారా జరపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రిజనల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్, యల్ డి యమ్ బాపూజీ, బ్యాంక్ మేనేజర్ అఖిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక సర్వే నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి



రాయపర్తి అక్షిత ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇల్లు పథకాల లబ్ధిదారుల ఎంపికకు మండలంలోని గన్నారం గ్రామపంచ యతీలో నిర్వహిస్తున్న సర్వే ను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సందర్శించారు. లబ్ధిదారుల ఎంపికను అర్హులైన పారదర్శకంగా చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి రామ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ఏ నాగమణి, డిఎం సివిల్ సప్లై ఆఫీసర్ డి సంధ్యారాణి, తాసిల్దార్ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కే ప్రకాష్, అసిస్టెంట్ ఇంజనీర్ పి ఆర్ ఏ ఈ శ్రీ ప్రియ, గ్రామపంచాయతీ కార్యదర్శి కరుణ శ్రీ, పంచాయతీరాజ్ %డ% రెవెన్యూ శాఖ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో కాలయాపన

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలు కాలయాపన చేయడం తగదని ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనే కుమారస్వామి అన్నారు. సోమవారం వస్కుల చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశంలో కుమార స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12,000 రూపాయలు రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని వాటిని అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పింఛన్ వెంటనే పెంచాలన్నారు. పేద చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టాలు కల్పించాలన్నారు ఇంటి



స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఫిబ్రవరి 8 9న మిర్యాలగూడ పట్టణంలో జరిగే ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి కాశి, ఎంసిపిఐయూ జిల్లా నాయకులు మోహన్, జ్యోతి భరత్ కిరణ్ రవి మల్లేష్ వినయ్ రమణ మల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

తలకొండపల్లి మండల పరిధిలో గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రత్యేకమైన కేక్ తయారు చేయించి కేక్ కటింగ్ చేయించి చాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,మిన్నాల దేవిడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ హరికిషన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, శెట్టి రాజశేఖర్,మట్ట అంజయ్య, సొప్పరి శీను,జక్కుల మల్లేష్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏదుల శంకర్,నరేందర్ గౌడ్,నవీన్ గౌడ్, వెంకటేష్,పరమేష్ ,రఫిక్,పవన్ వాల్మీకి, జాంగిర్, రాహుల్, లక్ష్మణరావు, ఈదమయ్య,ఊరుకొండ రామచంద్రి,కృష్ణయ్య,పర్వత్ రెడ్డి,సాయిలు,నిరంజన్, సీతారాములు,నరహరి,రామ్ రెడ్డి,రంగారెడ్డి,మాణిక రెడ్డి,జంగయ్య,సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

## - శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త శ్రీ జి శ్రీనివాసమూర్తి

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పరిధిలో శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు 7 నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ శ్రీనివాసమూర్తి తెలియజేశారు అదేవిధంగా ఈ ఒక్క బ్రహ్మోత్సవాల పత్రికను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు అనంతరం శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆలయ ధర్మకర్త శ్రీ జి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆమన్ గల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు సి చెన్నారెడ్డి, పి అశోక్ బాబు, బి నరసింహ, ఎంఏ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్కక్షన్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఎండి రహీం, ఆమన్ గల్ మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కల్లు పెంటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 26న జరుపుకొనే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా ధర్మకంచ మినీ స్టేడియం, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించే కార్యక్రమాలను ఏఓ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫైర్ ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని, స్టేజ్ అలంకరణ, పూలమొక్కల ఏర్పాటు, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టిన ఉత్తమ ఐదు మండలాలను ఎంపిక చేయాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో మూడు బృందాల వారీగా ఉత్తమ మండలాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో మన్సూర్, సిపిఓ పాపయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకురాలు కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన, హార్టికల్చర్ అధికారి శ్రీధర్ రావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ హుస్సేన్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**



ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ సోమవారం తెలిపారు, గ్రామసభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,రెవెన్యూ అగ్రికల్చర్ లకు సంబంధించిన అంశాలపై గ్రామ సభలు నిర్వహించునున్నట్లు తెలిపారు.

# షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు పెసా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

## ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలే బోయిన ఆదినారాయణ డిమాండ్.

**మంగపేట, అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ , ఎంపీడీవో బద్రు నాయక్, మరియు ఎంపీవోలును కలిసి వివరించిన తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ సేన కార్యదర్శి మడి సాయిబాబు ఆదేశాల మేరకు మంగపేట ఆదివాసి సేన మండల అధ్యక్షుడు పోలే బోయిన ఆదినారాయణ మరియు ప్రధాన కార్యదర్శి కల్తి రామకృష్ణ కలిసి షెడ్యూల్ ప్రాంతంలో 1996 పెసా చట్టానికి లోబడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైనా పెసా గ్రామసభల ద్వారా అర్హులైన ఆదివాసి గిరిజనులకు ఇవ్వాలి షెడ్యూల్ ప్రాంతం లో ఎల్ టి ఆర్ 1/59 1/70 1359 పస్లీ చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత



న్యాయస్థానం కూడా గృహలక్ష్మి పథకం విషయంలో డబ్ల్యూ పి 29444 ఆఫ్2023 ద్వారా తేదీ 19-10-2023 ను షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైనా ఆదివాసి గిరిజనులకే వర్తిస్తాయి అవి పెసా గ్రామ సభల ద్వారా అర్హులైన ఆదివాసులను ఎంపిక చేయాలని తీర్పు ఇచ్చినారు ఈ చట్టానికి లో బడి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆదివాసి సేన మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ మరియు ఆదివాసి సేన మండల ప్రధాన కార్యదర్శి కల్తీ రామకృష్ణ మంగపేట %వీ=ూ%. ఎంపీడీఓ. ఎంపీవో. కలిసి వినతి పత్రం అందజేశారు.

# ఖబడ్దార్ మాల సోదరులారా..

**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మందకృష్ణపై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని జిల్లా కార్యదర్శి ఎంఆర్పిఎస్ నంగునూరు మండలం ఇన్చార్జి ఆరెపల్లి కనకయ్య మాదిగ జిల్లా సంయుక్త కార్యదర్శి కందికట్ల రాజు మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షులు దేవులపల్లి బాలరాజు మాదిగ హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ పై అనుచిత వాక్యాలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆగస్టు ఒకటి 2024వ సంవత్సరం నాడు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాల్లో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాలు వారు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేసుకోవాలని సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో ప్రకటన చేసింది సమస్త తెలంగాణ ప్రజానీకె అని తెలుసుకోవాలన్నరు.



# ఆలోచింపజేసిన సంకల్పం నాటిక

## మహిళా పాత్రధారులతో అద్భుత ప్రదర్శన



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భక్త రామదాస్ కళాక్షేత్రంలోనెల నెలా వెన్నెల 90వ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సంచాలనాత్మక నాటిక సంకల్పం ప్రేక్షకులను ఆలోచిం పజేసింది. విశాఖపట్నం జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంకల్పం నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. మహిళా పాత్రధారులతో ఆధ్యాంతం ఈ నాటిక కొనసాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఉత్తమ రైతుగా ఎదిగి రైతే దేశానికి రాజని నిరూపించింది. వనం శ్రీముఖి శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది. తొలుత కీర్తిశేషులు సరళాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాలని అన్నారు. ఎంతో శ్రమ కోర్చి కళారూపాలను తయారు చేస్తున్న కళాకారులను అభినందించారు. ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ తిరుమల చార్యులు వనం కృష్ణవేణి నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మూట మర్రి డాక్టర్ నాగబతిన్ రవి దేవేందర్ సదానందం లక్ష్మీనారాయణ యాంకర్ మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం మయూరి సెంటర్లో గల మారుతి ప్లస్ ఛానల్ బిల్డింగ్ మూడవ అంతస్తులో సోమవారం నాడు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం యొక్క మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘసభ్యులు కేక్ కట్ చేసి తదనంతరం డాక్టర్ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యాభివృద్ధి దానికోసం ఈ సంఘం అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నోట్ బుక్స్ మరియు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం సిమెంట్ బల్లాలు వేయించడం తమ కర్తవ్యం అని సంఘం తెలియ జేసింది. గతంలో ఎంతోమంది మహనీయుల పుట్టినంరోజుల కార్యక్రమాలు చేశామని సంఘ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బూర సైదారావు గౌడ్ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం ఖమ్మం జిల్లా అధ్యక్షులు అవుట మధు ఖమ్మం టౌన్ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య కండక్టర్ గుగ్గిళ్ళ రోశయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ కోటేశ్వరరావు యాదవ్ శ్రీను రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు కిన్నెర గిరి ప్రసాద్ కనకయ్య శ్రీహరి కిరణ్ బాబు కట్టెకోల వెంకటేశ్వర్లు సాయి గౌడ్ గెల్లా శ్రీనివాస్ డా. దివ్యమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

## ఆర్డిఓ: సూర్యనారాయణ

**నడిగూడెం,అక్షిత న్యూస్:**

ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలలో తగిన ఏర్పాట్లను చేసి పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ ఆర్డివో సూర్యనారాయణ అన్నారు. గ్రామసభల నిర్వహణపై మండల స్పెషల్ ఆఫీసర్,డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలసి మండల అధికారులతో నడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలలో తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏవో దేవప్రసాద్, ఎంపీఓ విజయలక్ష్మి,జిపి స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు...

# రహదారులకు మోక్షం





## కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలో ఆర్ అండ్ బి రహదారుల ఏర్పాటు ,పటిష్టతకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తిమ్మన్నగూడెం వద్ద ఆర్ అండ్ బి సాగర్ రోడ్డు నుండి కనగల్ వయా తిమ్మన్నగూడెం వరకు 14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి పటిష్టపరచనున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా ప్రత్యేక నిధులను తీసుకువచ్చి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంలో భాగంగా ఈనెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలని అమలు చేయబోతున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా త్వరలోనే లబ్ధిదారులకు ఖాతాలలో 6000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలు జమ కానున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పాత రేషన్ కార్డులను కొనసాగించడంతోపాటు, నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వనున్నామని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,త్వరలో నిర్వహించనున్న గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ కింద రుణమాఫీ పొందని రైతులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ గణేష్, కనగల్ తహసిల్దార్ పద్మ ,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు .

# ఫార్మసిని ప్రారంభించిన సాయిబాబా

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ చిత్రపురి కాలనీ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీ ని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్యాతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వినియోగదారుల మన్ననలు పొందాలని, వ్యాపారం బాగా అభివృద్ధి జరుగాలని ఆకాంక్షి%శీ%చారు. ఈ కార్యక్రమంలో సిఓఓలు రామ్ మోహన్, ప్రసాద్, రెడ్డప్ప, డీజీమ్ లు సుబ్బారెడ్డి, రాం కుమార్,గంగిరెడ్డి, మేనేజర్ నాగరాజు, కృష్ణ,మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దార్గుపల్లి నరేష్, ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖను కలిసిన సంద బోయిన వెంకటేష్

**చేర్యాల జనవరి 20 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో కురుమ సంఘం నూతన భవనం 10 లక్షల వ్యయంతో సాంక్షన్ అయినందున, సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ఆకునూరు గ్రామా యువ నాయకుడు సందబోయిన వెంకటేష్ కు కురుమ సంగం ప్రొసీడింగ్ మరియు అదర్ కాపీని అందజేయడం జరిగింది. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ భవనం త్వరలోనే టెండర్ వేసి నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఏఈ కి ఫోన్ ద్వారా మాట్లాడి తెలిపారు.

